**Sakshi**

# ఏపీఆర్‌సెట్ తేదీల్లో స్వల్ప మార్పులు

ఏయూ క్యాంపస్ (విశాఖ తూర్పు): రాష్ట్ర వ్యాప్తంగా విశ్వవిద్యాలయాల్లో ఎంఫిల్, పీహెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహిస్తున్న ఏపీ రీసెర్చ్ ప్రవేశ పరీక్ష (ఏపీఆర్‌సెట్) తేదీల్లో స్వల్ప మార్పులు చేసినట్లు కన్వీనర్ ఆచార్య కె.శ్రీనివాసరావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 23, 24, 27, 28 తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. ఈ నెల 22న బక్రీద్ సందర్భంగా పరీక్ష తేదీల్లో మార్పులు చేశామని చెప్పారు. విద్యార్థులు ఈ మార్పును గమనించి తదనుగుణంగా పరీక్షలకు హాజరు కావాలని సూచించారు. ఆన్‌లైన్‌లో ప్రాక్టీస్ టెస్ట్‌లు అందుబాటులో ఉంచామన్నారు.